


కొడిమ్యాల: ర్యాలీలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



మెట్‌పల్లి: రేణుక ఎల్లమ్మ ఆలయం ఆవరణలో మొక్కను నాటుతున్న బీఆర్‌ఎస్ నాయకులు డాక్టర్ సంజయ్



జగిత్యాల అర్బన్: మొక్క నాటుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

# పచ్చని పండుగ

## ఊరూరా ఘనంగా హరితోత్సవం

- ఊరూరా ఘనంగా హరితోత్సవం
- ఉత్సాహంగా పాల్గొన్న ప్రజలు
- మొక్కలు నాటి నీళ్లు పోసిన ప్రముఖులు
- ధర్మపురి మండలం నేరెళ్ల, సారంగాపూర్‌లో పాల్గొన్న మంత్రి కొప్పుల ఈశ్వర్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, కలెక్టర్ యాస్మిన్ బాషా
- సారంగాపూర్‌లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

జగిత్యాల, జూన్ 19(నమస్తే తెలంగాణ) : తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా హరితోత్సవం జిల్లా వ్యాప్తంగా ఉత్సాహంగా సాగింది. ప్రతి పల్లె, గ్రామం, పట్టణాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటి, నీళ్లు పోసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముందుగా మొక్కలు నాటే ప్రాంతాలను ముగ్గులు వేసి అందంగా అలంకరించారు. ఆయా చోట్ల ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మొక్కల ప్రాముఖ్యతను, పచ్చదనం పెంపు కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. సోమవారం సారంగాపూర్ మండల కేంద్రంలోని బతుకమ్మ కుంట అటవీ ప్రాంతంలో అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హరితోత్సవం కార్యక్రమంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జడ్పీ చైర్మన్ దావ వసంత, కలెక్టర్ యాస్మిన్ బాషా, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి ఈశ్వర్ పాల్గొని మొక్కలు నాటారు. భావితరాలకు స్వచ్ఛమైన, కాలుష్య రహిత, హరిత తెలంగాణ సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొక్కలను నాటి పచ్చదనం కల్పించాలనేది సీఎం కేసీఆర్ ప్రధాన లక్ష్యమన్నారు. జిల్లా కేంద్రంలోని రోటరీ పార్క్, పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పాల్గొని మొక్కలు నాటారు. మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో నిర్వహించిన హరితోత్సవం కార్యక్రమంలో జగిత్యాల అడిషనల్ కలెక్టర్ మంద మకరందతో కలిసి జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు పాల్గొన్నారు. అన్ని గ్రామాల్లో జరిగిన వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని మొక్కలు నాటారు.



జగిత్యాల టౌన్: మొక్క నాటుతున్న ఎస్పీ భాస్కర్



జగిత్యాల రూరల్: మొక్క నాటుతున్న ప్యాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి



ధర్మపురి: నేరెళ్లలో మొక్క నాటుతున్న మంత్రి ఈశ్వర్




మల్యాల: ముత్యంపేట గ్రామంలో మొక్కలు నాటుతున్న సర్పంచ్ తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ రేణుక



మెట్‌పల్లి: మొక్కను నాటి నీరు పోస్తున్న మున్సిపల్ అధ్యక్షురాలు సుజాత, ఆర్డీవో వినోద్‌కుమార్



మేడిపల్లి : కొండాపూర్‌లో మొక్క నాటుతున్న జడ్పీ ఉపాధ్యక్షుడు హరిచరణ్‌రావు, అదనపు కలెక్టర్ మంద మకరంద



కోరుట్ల రూరల్: మొక్కకు నీళ్లు పోస్తున్న మున్సిపల్ అధ్యక్షురాలు అన్నం లావణ్య



గొల్లపల్లి: దట్నూర్ పాఠశాలలో మొక్కలపై అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



సారంగాపూర్‌లో జరిగిన వేడుకలకు హాజరైన విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు

ఇబ్రహీంపట్నం: మొక్క నాటుతున్న అదనపు కలెక్టర్ మకరంద, ప్రజాప్రతినిధులు, అధికారులు





గొల్లపల్లి: వెనుగుమట్లలో ర్యాలీ తీస్తున్న ప్రజలు, అధికారులు